# గేమ్‌చేంజర్




**జనవరి 1. సూర్యాస్తమయాలు యథావిధిగానే ఉంటాయి. అన్ని జీవులూ వాటి బతుకుపోరులోనే నిమగ్నమై ఉంటాయి. ఒకో రోజు ఒకోలా గడుస్తుందంతే! కానీ మనిషికి మాత్రం ఆ తేదీ ఒక మజిలీ. తన జీవితానికి వయసుల వారీగా ఎలాగైతే పుట్టిన రోజులు చేసుకుంటాడో... తన చుట్టూ ఉన్న లోకంలో సంఘటనలను నమోదు చేయడానికీ, భవిష్యత్తును అంచనా వేయడానికీ, గతాన్ని తవ్వుకోవడానికీ ఓ కొలమానమే జనవరి 1. ఆ రోజు నుంచి కొత్త సంవత్సరం ప్రారంభం అవుతుంది. చరిత్రలో మరో అధ్యాయం మొదలవుతుంది. అందుకే జనవరి ఒకటి ఓ తేదీ మాత్రమే కాదు! లోకం ఇంకా బాగుంటుందనే ఆశ, తన జీవితం మెరుగుపడుతుందనే కోరిక, జీవితాన్ని తిరిగి గాడిన పెట్టుకునే అవకాశం, సరికొత్త లక్ష్యాల వైపు నడిపించే కదలిక. ఇంతకూ ఈ 2025లో ఏం జరగబోతున్నది. ఎలాంటి మార్పులు మన జీవితాల్ని పలకరించబోతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా వెలువడుతున్న కొన్ని నివేదికలు, విశ్లేషణల ఆధారంగా ఆ మార్పులను ఊహించి, వాటికి సిద్ధపడే ప్రయత్నమిది!**

... కె.సహస్ర